Assembles Of The Living Elohim, India Presents.................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

Postal Regd. No. H/APM/01 Valid upto December 2005
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To
Bro./Sis,

VOLUME : 8 August-September 2005 Pages : 4 Issue : 92,93

# పునాది సిద్ధాంతములు ఎరుగని క్రైస్తవులు

క్రైస్తవుడు లేక క్రైస్తవులు అనే పదము కేవలం కేథలిక్స్ నుండి మాత్రమే ఉద్భవించినవి. దానిని పట్టుకునే ప్రొటెస్టంటులు వేలాడుతున్నారు. నిజానికి మొట్టమొదటి శతాబ్దంలోని వారెవరూ క్రైస్తవులుగా పిలవబడలేదు. కేథలిక్ మరియు ప్రొటెస్టంటు వారి బైబిల్లో ఈ పదము మూడు చోట్ల వ్రాయబడినది. (1) అ॥కార్య॥ 11:26, (2) అ॥కార్య॥ 26:27,28, (3) 1పేతురు 4:16.

**క్రీస్తు అనే పదమును బట్టియే క్రైస్తవులు అన్నారు.** హెబ్రీయులకు (ఇశ్రాయేలీయులు+యూదులు) ఆయన మెస్సీయగా మాత్రమే తెలుసు. వాళ్ళంతా మెస్సీయ వస్తాడని ఎదురు చూచారే గాని క్రీస్తు కొరకు కాదు. **మెస్సీయ క్రీస్తు కాదు. క్రీస్తు మెస్సీయ కాదు.** దానియేలు 9:25 ని పరిశీలిస్తే "అభిషిక్తుడగు అధిపతి ఫుట్‌నోట్‌లో మెస్సీయ అని వ్రాయబడిఉంది. మెస్సీయ అంటే అభిషిక్తుడని వ్రాయబడిఉంది. మెస్సీయ అనేది హెబ్రూ పదము. మెస్సీయ హెబ్రీయుల ఎలోహీంగా పిలువబడినాడు(నిర్గమ5:3, 7:16, 9:4,13).

ధర్మశాస్త్రము, ప్రవక్తల వచనములు అన్నియూ హెబ్రీ భాషలోనే వ్రాయబడినవి. భూమి యందంతట ఒక్క భాష ఒక్క పలుకు ఉండెను (ఆది 11:1) గనుక సృష్టికర్తయైన యావె హెబ్రీ భాషనే మొదట పలికినట్లు మనకు ఋజువవుతుంది. ఆఖరికి దమస్కురోడ్డులో సౌలును పడగొట్టిన యషువ మెస్సీయ తన పేరును హెబ్రీ భాషలోనే చెప్పినట్లుగా ఈ క్రింది రిఫరెన్సులు ఋజువు చేయుచున్నవి. (అ.కార్య.9:4, 22:7, 26:14) సౌలు కూడా హెబ్రీ భాషలోనే మాట్లాడినపుడు ఇశ్రాయేలీయులు నిశబ్దముగా ఉన్నారని అ.కార్య. 22:2 ఋజువు పరుస్తుంది.

మెస్సీయను వెంబడించిన శిష్యులందరూ హెబ్రీయులే గనుక ఆయన వారికి మెస్సీయగానే తెలుసు గాని క్రీస్తుగా కాదు. అయితే **"క్రీస్తనబడిన మెస్సీయ"** అని యోహాను 4:25లో వ్రాయబడినది. **"క్రీస్తనబడిన"** అనే ఈ పదం కలుపబడినది. మెస్సీయ అనే పదమును లేక బిరుదును మరుగు చేయడానికి ఉపయోగించిన పదమే ఈ "క్రీస్తనబడిన" పదం. ఖచ్చితంగా చెప్పాలంటే ఆయన "మెస్సీయ" యే గాని "క్రీస్తనబడిన మెస్సీయ" కాదు కానేరదు.

**ఈ "క్రీస్తనబడిన" అనే కలుపబడిన పదమునుండే క్రైస్తవులు అనేపదం వచ్చింది;** అటులనే వేరొక కలుపబడిన పదం కూడా చూద్దాం.

**"పౌలు అనబడిన సౌలు"** (అ.కార్య. 13:9). **"పౌలు అనబడిన"** అనే ఈ మాట కలుపబడినది. సౌలు అనే హెబ్రీపదమును / పేరును మరుగుచేయడానికి **"పౌలు అనబడిన"** అని మార్చారు.

మెస్సీయ సౌలును, సౌలా! సౌలా! అనే పిలిచాడు. చదవండి ఈ వాక్యాలు (అ.కార్య. 9:4,11, 22:7, 26:14) అననీయ ద్వారా బాప్తిస్మం పొంది సువార్త ప్రారంభించాక కూడా ఆయన సౌలుగానే వ్రాయబడ్డాడు. (అ.కార్య. 9:11,17,22,24, 11:25,30, 12:25, 13:1,2,7). అ.కార్య. 13:9 నుండి మాత్రం సౌలు అనే ఆయన అసలుపేరును మరుగుచేసేసి పౌలుగా వ్రాసేసారు. అటులనే మెస్సీయ అనే ఆయన అసలు బిరుదును లేక పదమును మరుగుచేసి క్రీస్తుగా వ్రాసేసారు. **ఆయన శిష్యులు ఆయనను మెస్సీయను కనుగొంటిమి అని అన్నారేగాని క్రీస్తును కనుగొంటిమి అని అనలేదు. (యోహాను 1:41).**

మెస్సీయ అనుమాటకు అభిషిక్తుడని అర్థము (యోహాను 1:42) యోహాను 1:42 లోని అభిషిక్తుడని అనే మాటకు ఫుట్‌నోట్‌లో మూలభాషలో క్రీస్తు అని వ్రాసారు. క్రీస్తు అని వ్రాయబడిన ఆ మూలభాష ఏమిటో బైబిల్ సొసైటీ దొంగలు మనకు చెప్పవలసి ఉంది. మూలాభాషా? అంటే ఏమిటో తెల్సుకొని నాకు చెప్పండి. అది ఎక్కడిదో? ఎవరిదో? దాని లిపి ఏమిటో? దానిని ఎవరు మాట్లాడుతున్నారో నాకు చాలా అవసరం. క్రైస్తవులు అని పిలవబడే ప్రతీ క్రైస్తవుడు ఈ మూలభాషను తెల్సుకోవలసిఉన్నది.

బైబిల్ మూలాభాషలో వ్రాయబడలేదు. హెబ్రీలో వ్రాయబడినది. మెస్సీయ శిష్యులందరూ హెబ్రీయులే గనుక మత్తయి నుండి ప్రకటన వరకూ కూడా హెబ్రీలోనే వ్రాయబడినది. అనేకమైన హెబ్రీపదములు మనకు కనిపిస్తున్నాయి. ఉదా: మెస్సీయ, హల్లెలూయ, ఆమెన్, రబ్బీ, రబ్బూనీ, గొల్గొతా, ఎప్ఫత్తా, తలితాకుమి, ఏలీ, ఏలీ, లామా సబక్తానీ మొదలైనవి. జరిగిన సంఘటనలు మరియు వ్రాయబడిన ప్రదేశములన్నీ ఇశ్రాయేలు దేశమునకు సంబంధించినవై యుండగా, హెబ్రీలోగాక గ్రీకులో ఎలా వ్రాయబడింది బైబిలు? క్రొత్త నిబంధనను వ్రాసిన వారంతా ఆయన శిష్యులు కారా? ఆలోచించండి.

1. మొట్టమొదటిగా బైబిల్ యూదులది (రోమా 3:1-3)
2. రక్షకుడైన మెస్సీయ యూదుడు (యోహాను 4:9)
3. రక్షణ యూదులనుండే అన్యులకు వచ్చింది (యోహాను 4:22)
4. క్రొత్తనిబంధన ఇశ్రాయేలీయులది+యూదులది (యిర్మీయా 31:31, హెబ్రీ 8:8)
5. మెస్సీయ వచ్చింది కూడా యూదులకొరకే (మత్తయి 10:5-6)
6. వాగ్దాన నిబంధనలు, నిరీక్షణ అన్నీయూదులవే (ఎఫెస్సీ 2:12, రోమా 9:4)
7. లోకమందు ఎలోహీం యూదులవాడే (ఎఫెస్సీ 2:12)
8. రొట్టె, పిల్లలైన యూదుల కొరకే (మత్తయి 15:26)
9. మెస్సీయ యూదుల రాజు (మత్తయి 2:2)
10. మెస్సీయ స్వకీయుల యొద్దకే వచ్చెను (యోహాను 1:11)
11. మెస్సీయ కొరకు ఎదురు చూచినవారు యూదులే (యోహాను 4:25)
12. మెస్సీయ వారి దేశంలోనే పుడతాడని వారికి తెలుసు (మత్తయి 2:4)
13. యూదులకు ఆయన "మెస్సీయ" గానే తెలుసు (యోహాను 1:41-42)
14. ఆయన శిష్యులందరూ యూదులే (మత్తయి 10:2-4)
15. ఇశ్రాయేలు వంశంలో నశించిన గొఱ్ఱెల యొద్దకే ఆయన వచ్చాడు (మత్తయి 10:6)
16. విందు సిద్ధపర్చింది యూదులకే (మత్తయి 22:1-10)
17. పస్కా భుజించినది వారితోనే (మత్తయి 26:17-29)
18. ఆయనను అప్పగించిన వాడు ఆయనవాడే (మత్తయి 26:14-16)
19. ఆయనను చంపింది కూడా ఆయనవారే (11:26,59)
20. జరిగిన చరిత్ర అంతా యూదులదే : జరిగిన ప్రదేమంతా ఇశ్రాయేలీయుల దేశములోనే మాట్లాడిన భాష హెబ్రీయే.

**గమనించండి**

1. **యషువ మెస్సీయను యూదులరాజు (మత్తయి 2:2) అని అన్నారే** గాని క్రైస్తవమత లేక మార్గ స్థాపకుడని అనలేదు.
2. **మనుష్యకుమారుడు, ఎలోహీం కుమారుడు, యోసేపు కుమారుడు, అద్వితీయ కుమారుడు, ప్రియ కుమారుడు అను మాటలతోనే ఆయనను పిలిచారు** గాని క్రైస్తవుల దేవుడని, త్రిత్వంలో రెండవ వ్యక్తని, పిలవలేదు.
3. **నజరేయుడని (మత్తయి 2:23) అన్నారే** గాని యేసుప్రభువు అని అనలేదు.
4. **పిలాతు ఆయనను చూచి యూదుల రాజువు నీవేనా (మత్తయి 27:11) అని అడిగాడే** గాని క్రైస్తవమత స్థాపకుడవు నీవేనా? అని అడగలేదు.
5. **ప్రజలు, శిష్యులు ఆయనను రబ్బీ, రబ్బూనీ అని పిలిచారే** గాని క్రైస్తవ బోధకుడా! అని పిలవలేదు.
6. **ధర్మశాస్త్రంలో మోషేయు ప్రవక్తలు ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి (యోహాను 1:45) అని అన్నారే** గాని మాల-మాదిగల దేవుడని, లేక అమెరికా దొరల దేవుడని అనలేదు.
7. **లోక పాపమును తీసివేయు ఎలోహీం గొఱ్ఱె పిల్లని యోహాను అన్నాడే**గాని క్రైస్తవుల పాపం తీసివేసేవాడని అనలేదు.

**క్రీస్తు అనే పదం పరిశీలిద్దాం.**

క్రీస్తు అనేపదం క్రిష్టోస్ అనే పదం నుండి వచ్చింది. క్రిష్టోస్ అంటే సూర్యదేవుడని అర్థం. రోమీయులు సూర్యారాధికులు. Sun Worshippers - Sunday Worshipers. ఈ సూర్యారాధికులే రోమీయులు. వీరు మెస్సీయ క్రీస్తుగా మార్చి క్రైస్తవులుగా చలామణి అయ్యారు. వీరు పూర్తిగా అన్యులు, వీరివి అన్నీ అన్యసాంప్రదాయములే. గొప్ప విగ్రహారాధికులు. యూదులు వీరికి భిన్నమైనవారు. యూదులు సబ్బాతీయులైతే వీరు సూర్యారాధికులు గనుకనే సన్‌డే (సూర్యుని దినం) ఆదివారమును వీరు ఆరాధిస్తూ ఉన్నారు. వీరు సత్యవంతుడైన ఎలోహీంను తెలుసుకొని కూడా, అన్యసాంప్రదాయములైన విగ్రహారాధన, పూజలు, విగ్రహసంబంధమైన దినములు, క్రిస్టమస్, లెంట్, బర్త్‌డేలు, డెత్‌డేలు చేసుకుంటూ యూదులకు వ్యతిరేకమైన సిద్ధాంతాలు స్థాపించుకొని క్రైస్తవులుగా

స్థిరపడ్డారు. అందుకే క్రైస్తవులు అంటే కేథలిక్కులు ప్రొటెస్టంట్స్ అను రెండు బలమైన వర్గాలుగా చెబుతారు. కేథలిక్కులు పేతురును ఎత్తిచూపుతూ ఆయనను, మొదటి పోపుగా వర్ణిస్తారు. నిజానికి అది పచ్చి అబద్ధం. పేతురు అసలు పేరు కేఫా అంటే రాయి అని అర్థం. (యోహాను 1:42) ఆయన యూదుడు. కేథలిక్కుల నుండి బయటకు వచ్చిన వారే ప్రొటెస్టంట్స్. **కాని వీరికంటే ముందుగా ఉన్న మెస్సీయను నమ్మిన యూదులే నిజమైన విశ్వాసులు.** వారే నిజ సమాజ విశ్వాసులు. వారు కేథలిక్కులు కారు, ప్రొటెస్టంట్స్ కారు. **వారు మెస్సీయానిక్ జ్యూస్ (మెస్సీయను నమ్మిన యూదులు)**

1. **అ.కార్య. 11:26 అంతియొకయలో శిష్యులు "మెస్సీయాను నమ్మిన యూదులు" అనబడిరి.** అని The Scriptures, Complete Jewish Bible, Restoration of original Sacred Name New Testament, The Sacred Scriptures, Jewish New Testament, Restoration Scriptures అను బైబిల్స్ చెపుతున్నాయి.
2. **అ.కార్య. 26:28** అగ్రిప్ప రాజు యూదుడు గనుక సౌలును **"ఇంత సులభముగా నన్ను మెస్సీయను నమ్మే యూదునిగా చేయ జూచుచున్నావే?"** అని అంటున్నాడు.
3. **1పేతురు 4:16** ఇది పేతురు వ్రాసిన పత్రిక గనుక పేతురు కూడా **"ఎవడైనను మెస్సీయ వాడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే ఎలోహీంను మహిమ పర్చవలెను"** అని వ్రాసాడు.

ఎన్నో తర్జుమాతప్పులతో తెలుగు బైబిలును అనువదించిన తర్జుమా దారులు దానిని తప్పులతో ముద్రించుచున్న బైబిలు సొసైటీ వారు అనేకమైన చోట్ల దొరికిపోతూ సమాధానం చెప్పలేక నోరు మూసుకొని మౌనం వహిస్తున్నారు. 150 దేశాలలో ఈమోసం నడిచిపోతుంది. ప్రపంచంలో ఈస్కామ్ ద్వారా క్రైస్తవ జనాంగం మోసపోయింది. సత్యమును అన్వేషించే వారికన్నా, ఆచారసాంప్రదాయంలోనే మగ్గిపోతున్న జనాంగానికి మేలుకొలుపుటకై ఈ విషయాలు వ్రాయవలసివస్తుంది.

1. 120 మంది మేడగదిలో పెంతెకోస్తును పండుగ దినమున కూడుకొనిన వారు యూదులే. (అ.కార్య. 1:11,13,15)
2. పేతురు ద్వారా 3000 మంది రక్షించబడిన వారంతా యూదులే. (అ.కార్య. 2:5-7, 14-37)
3. పేతురు ప్రసంగించినది ఇశ్రాయేలీయులతోనే. (అ.కార్య. 3:12)
4. విశ్వసించిన 5000 మంది పురుషులు యూదులే. (అ.కార్య. 4:4)
5. అననీయ సప్పీరాలు యూదులు. (అ.కార్య. 5:1-5)
6. పేతురు యోహానులు మాట్లాడిన మనుష్యులు ఇశ్రాయేలీయులే. (అ.కార్య. 5:35)
7. హెబ్రీయులు, గ్రీకు భాష మాటలాడువారు యూదులు, ఇశ్రాయేలీయులే. (అ.కార్య.6:1)
8. స్తెఫనుతో తర్కించిన సమాజముల వారంతా యూదులే. (అ.కార్య. 6:8-15, 7:2)
9. యవ్వనుడైన సౌలు (అ.కార్య. 6:58) యూదుడే.
10. సౌలు మెస్సీయను నమ్మిన యూదయ సమాజములను నాశనం చేయుచుండెను. (అ.కార్య. 8:3+9:1-2)

ఇశ్రాయేలుదేశంలో మొదటిగా సువార్త ప్రకటించిన మెస్సీయ శిష్యులు తదుపరి అన్యదేశస్థులకు సువార్త ప్రకటించారు. (మత్తయి 28:16-20, అ.కార్య. 1:8, 8:1-5,14, 9:31, 10:46, 13:46-48).

సౌలు మెస్సీయ ద్వారా మార్పుచెందబడిన తరువాత ఆయన చేసిన ముఖ్యమైన బోధ ఏమంటే **"యషువయే మెస్సీయ"** అని మాత్రమే. అంతకు ముందు యషువను మెస్సీయగా సౌలు అంగీకరించలేదు. మార్పుచెందిన తరువాత యషువయే ఎలోహీం కుమారుడని (అ.కార్య. 9:21) ఆయనే మెస్సీయ అని (అ.కార్య. 9:22, 17:3, 18:5) బోధించాడు. అపొల్లో అను యూదుడు కూడా యషువయే మెస్సీయ అని బోధించాడు. (అ.కార్య. 18:28). యషువయే మెస్సీయ అని నమ్మిన యూదులను బాధించిన సౌలు అదే సత్యమును నమ్మి బలమైన సాక్షిగా మారాడు. అందువలననే యూదులలో రెండు బలమైన వర్గాలు ఏర్పడినవి.

| 1. యషువను మెస్సీయగా నమ్మని యూదులు | 2. యషువను మెస్సీయగా నమ్మిన యూదులు |
|---|---|
| ఈ యూదులు సున్నతి పొందవలెననుచూ (అ.కార్య. 15:1,5,24) అన్యజనులను కలవరపరచుచూ తిరుగుచున్నారు. సున్నతి పొందవలెనని భిన్నమైన సువార్తను (గలతీ 1:6) బోధించినారు. ధర్మశాస్త్ర సంబంధమైన నీతి అనే సున్నతి (గలతీ 2:1-16). పొందివలెనని బలవంతం చేయుచున్నారు. (గలతీ 6:12-13), (ఫిలిప్పీ 3:2) | మోయలేని కాడియైన సున్నతిని అన్యులపై రుద్దవద్దని హెచ్చరింపబడిరి. (అ.కార్య. 15:10, 19-20,28,29). సున్నతితో సంబంధం లేదని బోధించబడిరి. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపిన రక్తమును విసర్జించమని బోధించిరి. (అ.కార్య. 15:20,28,29). |
| బలులు, నైవేద్యములు అర్పించుకుంటూ వచ్చిన మెస్సీయను వదిలి ఇంకా మెస్సీయ రాలేదనుకొనుచూ భ్రమలో మెస్సీయ కొరకు ఎదురు చూస్తున్నారు. | మెస్సీయను కనుగొని (యోహాను 1:45, 4:46) కాలమును గుర్తించి ఆత్మతోను సత్యముతోను ఆయనను ఆరాధిస్తూ ఆయన రక్తం ద్వారా రక్షింపబడినారు. |
| అక్షరానుసారమైన భక్తి అంటే శారీరకసున్నతి (రోమా 2:29) కలిగి ఉన్నారు. | ఆత్మనుసారమైన భక్తి అంటే హృదయ సున్నతి (రోమా 2:29) కలిగి ఉన్నారు. |
| ధర్మశాస్త్రమును కలిగి ఉన్నారే గాని దానిని బట్టి నడువరు. (రోమా 2:13, అ.కార్య. 7:53) | ధర్మ శాస్త్రము ననుసరించి నీతిమంతులుగా తీర్చబడినవారు (రోమా 2:13) |
| సూచక క్రియలు చేయమని అడిగే స్థితిలో ఉన్నారు. (మత్తయి 12:38-40, 1కొరింథీ 1:22, లూకా 23:8) | ఆయనే వాక్యము గనుక వాక్యమునకే ఎక్కువ ప్రాముఖ్యత. (2పేతురు 1:19) |
| తండ్రిని అంగీకరిస్తున్నామంటూ కుమారుని ముద్దుపెట్టుకోలేని వారు వీరే మెస్సీయ విరోధులు. (కీర్తన 2:12, 1యోహాను 2:22) | కుమారుడే తండ్రి అని నమ్మి (యోహాను 14:8-10), ఆ బోధయందు నిలిచి ఉండుట. 3యోహాను 9వ వచనం. |
| యషువను మెస్సీయ అని నమ్మని అబద్ధికులు. (1. యోహాను 2:22) | యషువయే మెస్సీయ అని నమ్మిన సత్యవంతులు. (అ.కార్య. 17:3, 18:28) |
| కఠినపర్చబడిన కర్కోటకులు. (అ.కార్య. 19:9) | యషువను అంగీకరించిన విధేయులు (అ.కార్య. 17:4) |
| రక్షించబడు వారికి అడ్డుబండలు. (1థెస్స 2:16) | సర్వోన్నతుడైన ఎలోహీం దాసులు రక్షణమార్గం ప్రచురించు వారు (అ.కార్య. 16:17) |
| గొఱ్ఱెపిల్లను చంపుకుంటూ, దాని రక్తం గడపల మీద వ్రాసుకుంటూ పస్కాను ఆచరించువారు. (లేవీ 23:5-8) | మెస్సీయనే లోకపాపమును తీసివేయు గొఱ్ఱెపిల్లగా అంగీకరించి రొట్టె-ద్రాక్షారసమును తినువారు. (1కొరింథీ 5:7,8) |
| బలులు అర్పించుకుంటూ పండుగలు చేసుకుంటూ ఉంటున్నారు. లేవీ. 23వ అధ్యాయం. | యషువ మెస్సీయను స్తుతిస్తూ పండుగలను ఆచరిస్తున్నారు. (అ.కార్య. 2:1) |
| ధర్మశాస్త్ర ప్రకారంగా జీవిస్తున్నట్లు, నడుస్తున్నట్లు నటిస్తూ దానికి వ్యతిరేకమైన జీవితం జీవించుచున్నారు. (అ.కార్య. 7:53, 23:2-5) | ధర్మశాస్త్రము ప్రకారంగానే జీవిస్తూ నీతిమంతులుగా తీర్చబడుచున్నారు. (లూకా 1:5, అ.కార్య. 24:14,15, 25:8) |
| సబ్బాతును ఆచరించువారేగాని సత్యము విషయంలో మూర్ఖులు సబ్బాతురోజునే చాలా చెడు ఆలోచనలు కలిగి ఉన్నారు. (అ.కార్య. 13:48,50, 14:2,5, 17:5,13) | సబ్బాతును ఆచరిస్తూ సత్యమార్గంలో నడుచుచూ మెస్సీయాను నమ్మిన యూదులు+అన్యజనులు. (అ.కార్య. 13:42,44) ఆదివారం అనే ప్రసక్తివీళ్ళకి తెలియదు అసలు బైబిల్లో **ఆదివారం అనే మాటలేదని బైబిల్ సొసైటీవారే అంగీకరించారు.** |
| ఆదికాండం నుండి మలాకీ వరకునే నమ్మి అందులో వ్రాయబడిన పండుగలనే బలులు అర్పిస్తూ చేసుకుంటూ జీవిస్తున్నారు. | ఆదికాండం నుండి ప్రకటన వరకూ నమ్మి, అందులో వ్రాయబడిన పండుగలనే నమ్మి వాటిని ఆచరిస్తూ మెస్సీయను స్తుతిస్తున్నారు. **క్రిస్మస్, లెంట్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌సన్‌డే మొదలైనవి అన్యజాతి పండుగలు వీరికి అసలు తెలియవు. ఇది కేథలిక్కుల కల్పన.** |

యషువ మెస్సీయ శిష్యులలో బహుబలమైన మరియూ క్రొత్తనిబంధన పుస్తకములు ఎక్కువగా వ్రాసినవ్యక్తి సౌలు మాత్రమే. అతను ముఖ్యప్రసంగీకుడు బహు జ్ఞానము కలిగినవాడు. గమానియేలు పాదముల యొద్ద ధర్మశాస్త్రము పారాయణము చేసిన నిష్ఠగల పరిసయ్యుడు. ఆయన చేసిన నాలుగు ప్రయాణముల పూర్తివివరములే ఆయన వ్రాసిన పుస్తకములు. అటులనే ఇతరులైన శిష్యులు.

**అపోస్తలుడైన సౌలును ఎవరూ క్రైస్తవ నాయకుడని పిలవలేదు.** యషువ మెస్సీయ్యను క్రైస్తవమత స్థాపకుడని పిలవలేనట్లే, ఈయననూ క్రైస్తవుడని వారు పిలువలేదు. అయితే మరి ఏమన్నారు? వాక్యంలోనే చూద్దాం!

- ❖ ఈ మనుష్యుడు పీడవంటివాడును, భూలోకమందున్న సకలమైన యూదులను కలహమునకు రేపువాడును; నజరేయుల మత బేధమునకు నాయకుడునై యున్నట్టు మేము కనుగొంటిమి (అ.కార్య. 24:5).
- ❖ క్లౌదియ లూసియ సౌలును, రోమీయుడని అంటున్నాడు (అ.కార్య. 23:26,27), సౌలు కూడా తను రోమీయుడనే ఒప్పుకుంటున్నాడు (అ.కార్య. 22:28, 16:37-40).
- ❖ రోమీయులు సౌలును, యూదుడని అంటున్నారు (అ.కార్య. 16:20,21).
- ❖ సౌలు, తను పరిసయ్యుడని పరిసయ్యుల సంతతివాడని అంగీకరిస్తున్నాడు (అ.కార్య. 23:6, 26:5).

- ❖ నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను. (అ.కార్య. 22:3, 21:39) అని సౌలు ఒప్పుకుంటున్నాడు.
- ❖ నేను కూడా ఇశ్రాయేలీయుడను, అబ్రాహాము సంతానమందలి బెన్యామీను గోత్రమునందు పుట్టినవాడను. (రోమా 11:1) లో సౌలు అనినమాటలు. యూదులను నా రక్తసంబంధులు (రోమా 11:14) అని సౌలు సంబోధిస్తున్నాడు.
- ❖ **బైబిల్లో గాని, ఆయన వ్రాసిన పత్రికలలో గాని ఆయన క్రైస్తవుడిగా అంగీకరించబడలేదు. అసలు క్రీస్తు – క్రైస్తవుడు అనే పదములు అపోస్తలుడైన సౌలుకి తెలియవు.**

ముస్లిం సోదరులను చూడండి. వాళ్ళదేవుడైన అల్లాను ప్రపంచంలో ఏ మూలనున్న ముస్లిం అయినా అల్లా అనే పిలుస్తాడు గాని భాష బాషకు ఆయన పేరును మార్చి నమాజ్ చెయ్యరు. అటులనే హిందువులను చూడండి. వాళ్ళ దేవుళ్ళలో ఎవరినైనా వారు ఏ ప్రదేశములో ఉన్నా (ఆఖరికి అమెరికాలో సహితం) ఆ పేరుతోనే పిలుస్తున్నారు. ఈ సోదరులకున్న ఇంగిత జ్ఞానం కూడా క్రైస్తవులకు లేదా? భాష భాషకూ ఆయన పేరు ఎలా మారిపోతుంది? ఎందుకు ఇది ఇలా జరిగింది? అనే ఆలోచన చేసే క్రైస్తవుడు ఎవడైనా ఉన్నాడా? ఎంతసేపు సంస్థల్లో పడి పదవులు సంపాదించుకుంటూ, వాడ్ని–వీడ్ని పొగుడుకుంటూ అయ్యగారు– అమ్మగారు అంటూ సంస్థానాధిపతులను దువ్వుకుంటూ దాస్యపు ఆత్మ కలిగి జీవించడమే గాని సత్యమునకు చెవియిచ్చే క్రైస్తవ బోధకుడెవడైనా ఉన్నాడా? అని నేను పరిశీలిస్తూ ఉంటాను. ఎవడూలేడు. రేడియో బోధకులుగాని, టి.వి. బోధకులు గాని ఆయన పేరును ఉచ్చరించేవాడే లేడు. ప్రజలకు ఆయన స్వచ్ఛమైన నామమును తెలియపర్చేవాడే లేకపోగా పైగా ఎవరైనా వారిని తప్పు అని ఖండిస్తే వాళ్లపై లేనిపోని చెడు ప్రచారములు చేస్తూంటారు. వాళ్ళ సంఘాలు సత్యంలో నడవకుండా సత్యమును కప్పిపుచ్చు పుస్తకములు వ్రాస్తూ ఉంటారు. ఉదాహరణకు :

**"సింహనాదం"** అనే పుస్తకంలో 147వ పేజీలో అద్దంకి రంజిత్ ఓఫీర్ "యషువా మెస్సీయా" అని తీరాలా? అనే హెడ్డింగ్‌తో సత్యాన్ని వక్రీకరిస్తూ అసత్యాన్ని ప్రజలకు అందించాడు. యెజెబేలు సిద్ధాంతాలేవో ఈ (అబద్ధ) ప్రవక్తకి తెలియవు. తెలిసినా లేక తెలియచెప్పినా ఇతను దానిలోనుండి బయటకు రాలేదు.

సత్యమునకు "పిచ్చి" (మార్కు 3:21, అ.కార్య. 12:15, 26:24, 1కొరింథీ 1:24, 2కొరింథీ 11:23) అనే వేరొక పేరు ఉంది. పాపం అద్దంకికి (ఈయన సత్యమునకే పెద్ద అడ్డంకు) తెలియదేమో?

సాతాను జ్ఞానం గలవారినే ఎన్నుకుంటాడు.అనేక మంది మంచివారిని పాడు చేయుటకు, అటులనే అద్దంకి వారు అనేక మంది మంచివారిని తమ పుస్తకముల ద్వారా పాడుచేయుచున్నారు.

డియర్ బ్రదర్ అద్దంకి, నేను మిమ్మును ఒక ప్రశ్న అడుగుతాను చెప్పండి. మిమ్ములను అద్దంకి రంజిత్ ఓఫీర్ అనే పిలవాలా? (గ్రీకు భాషలో మీ పేరు ఏమిటి? హెబ్రీ భాషలో మీ పేరేమిటి?) ఏ పేరు పెట్టి పిలిచినా మీరు పలికేస్తారా? అలాంటప్పుడు ఈ పేరే మీరు ఎందుకు వ్రాసుకుంటున్నారు? మీ పుస్తకాలన్నిటినీ నేను చదివాను. సరుకు (సత్యము) లేదు సోదె వుంది. మీ పుస్తకాలన్నిటికీ నేను మీకు డబ్బు పంపించాలనుకుంటున్నాను. మీ పేరు మార్చేసి వేరొక పేరుతో మీ ఇంటి అడ్రస్సుకే డబ్బు ఎమ్.ఒ. చేస్తాను. మీరు తీసుకోగలరా? పోస్టుమేన్ మీకు ఇవ్వగలడా?

సింహనాదం ఏమిటి? సింహం నాదం చెయ్యదు గర్జిస్తాది. సింహగర్జన అనాలి సర్పనాదము అనాలి. సింహం రూపంవేసి సర్పనాదం వాయించడం ఏమీ బాగాలేదు.

అయ్యా! రంజిత్ గారూ మీరంతా అపోస్తలులు (సాతాను కూడా యోబు దగ్గరకు పంపబడిన అపోస్తలుడు) కాని మీకు అపోస్తలుల బోధ తెలియదు. రక్షకుడు యూదుడై యూదయదేశంలో పుట్టినపుడు ఆయన పేరు యూదయపేరై ఉంటుందనే కనీస జ్ఞానం కూడా తెలియకుండా "ఈసూస్ క్రిస్టోస్" అనే గ్రీకు దేవత పేరు మీరు వ్రాస్తున్నారే? మీరు ఇంకా చాలా ఎదగాలి. మీ క్రింద ఉన్నవారిని చూచి సంబరపడకండి. మీకు పైన చాలా మంది ఉన్నారు. వాళ్ళని చూడండి. యషువ అంటే యావె రక్షకుడు అని అర్ధం. కేథలిక్కు బైబిల్లో యావె అని వ్రాయబడి ఉండగా ప్రొటెస్టంటు బైబిల్లో యెహోవాగా వ్రాయడానికి గల కారణం తమరు చెప్పగలరా? ఆ బైబిలునే గదా మార్టిన్ లూథర్ బయటకు తీసుకువచ్చింది. ఆలోచించండి. (మీరు వ్రాసిన తప్పులన్ని అంచలంచెలుగ వ్రాస్తాను).

**అపోస్తలులంతా యూదులు, వారు మాట్లాడిన భాష హెబ్రీ అని ఋజువు అయ్యింది. అపోస్తలుడైన సౌలుకి మెస్సీయ తన పేరును హెబ్రీభాషలోనే చెప్పాడు. అ.కార్య. 26:14 ఇప్పుడు అపోస్తులుడైన సౌలు యూదులకు చేసిన సువార్తను పరిశీలిద్దాం!**

| మెస్సీయను **నమ్మని** యూదులు | మెస్సీయను **నమ్మిన** యూదులు |
|---|---|
| యాకోబును చంపినపుడు, పేతురును పట్టుకొనుటకు ఇష్టపడిన యూదులు. (అ.కార్య. 12:1–3) | పేతురు కొరకు ప్రార్ధన చేయుచున్న యూదయ సమాజము. (అ.కార్య. 12:5,12) |
| పాపు అనే ఊరిలో ఉన్న గారిడీ వాడును అబద్ధ ప్రవక్తయునైన బర్‌యేసు అను ఒక యూదుడు. (అ.కార్య. 13:6) | సెర్గి పౌలు అను మెస్సీయను నమ్మిన అధిపతి. (అ.కార్య. 13:7) |
| పిసిదియలోని అంతియొకయ సమాజము. (అ.కార్య. 13:14 )<br>యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు, సౌలు చెప్పిన వాటికి అడ్డము చెప్పిరి. (అ.కార్య.13:45–46)<br>యూదులు భక్తి మర్యాదలు గల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి సౌలునకును బర్నబాకును హింస కలుగజేసి, వారిని తమ ప్రాంతముల నుండి వెళ్ళ గొట్టిరి. (అ.కార్య. 13:50) | అనేకులు యూదులును, భక్తిపరులైన యూదామత ప్రవిష్టులును సౌలును బర్నబాను వెంబడించిరి. (అ.కార్య. 13:43)<br>అన్యజనులు+నిత్యజీవమునకు నిర్ణయింపబడిన వారు విశ్వసించిరి. (అ.కార్య. 13:48) |
| అవిధేయులైన యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీద పగ పుట్టించిరి. (అ.కార్య. 14:2)<br>కొందరు యూదుల పక్షముగా ఉండిరి. (అ.కార్య. 14:4) అన్యజనులును యూదులును తమ అధికారులతో కలిసి వారి మీద పడి వారిని అవమానపరచి రాళ్ళు రువ్వి చంపవలెనని యుండిరి. (అ.కార్య. 14:5) | ఈకొనియలో సమాజ మందిరములో బోధించగా అనేకులు, యూదులును గ్రీసు దేశస్తులును నమ్మిరి. (అ.కార్య. 14:1)<br>కొందరు అపోస్తలుల పక్షముగా ఉండిరి. (అ.కార్య. 14:4) |
| అంతియొకయనుండి ఈకొనియ నుండియు యూదులు వచ్చి జనసమూహములను తమ పక్షముగా చేసికొని, సౌలు మీద రాళ్ళు రువ్వి చనిపోయెనని పట్టణము వెలుపలికి ఈడ్చిరి. (అ.కార్య. 14:19) | శిష్యులు అతని చుట్టూ నిలిచి యుండగా అతడు లేచి మరునాడు దెర్బేకు బయలుదేరిపోయెను. అనేకులను శిష్యులనుగా చేసాడు. (అ.కార్య. 14:21,22) |
| సున్నతి పొందవలెననే యూదులతో విశేషవివాదము తర్కము జరిగినది (అ.కార్య. 15:1,5) | అన్యజనులకు సున్నతి అవసరంలేదని తీర్మానించడమైనది. (అ.కార్య. 15:10,19,23) |
| థెస్సలోనీకలోని యూదుల సమాజ మందిరములో యషువయే మెస్సీయ అని బోధించుచుండగా.... అయితే యూదులు మత్సరపడి పనిపాటులు లేక తిరుగు కొందరు దుష్టులను వెంటబెట్టుకొని గుంపుకూర్చి పట్టణమెల్ల అల్లరి చేయుచు యాసోను ఇంటిమీద పడిరి. (అ.కార్య. 17:5) | కొందరును భక్తి పరులగు గ్రీసు దేశస్తులలో చాలామందియు, ఘనత గల స్త్రీలలో అనేకులును ఒప్పుకొని సౌలుతోను సీలతోను కలిసికొనిరి. (అ.కార్య. 17:4) యాసోను కూడా సౌలును వెంబడించిన శిష్యుడు |
| బెరయలోని యూదుల సమాజ మందిరంలో బోధించగా థెస్సలోనికలో యుండు యూదులు తెలుసుకొని అక్కడికి వచ్చి జనసమూహములను రేపి కలవరపరచిరి. (అ.కార్య. 17:13) | వారు లేఖనములు పరిశోధించిరి గనుక వారిలో అనేకులు, ఘనత గల గ్రీసు దేశస్తులైన స్త్రీలలోను పురుషులలోను విశ్వసించిరి. (అ.కార్య. 17:11–12) |
| ఏథెన్సులోని యూదుల సమాజ మందిరములలో బోధించగా కొందరు వాదించిరి, వదరబోతనిరి, అన్యదేవతలను ప్రచురిస్తున్నాడనిరి, రకరకాలుగా మాట్లాడిరి. కొందరైతే అపహాస్యం చసిరి. (అ.కార్య. 17:17,18,19,32) | కొందరు మనుష్యులు హత్తుకొని విశ్వసించిరి. (అ.కార్య. 17:34)<br>అరెయొపగీతుడైన దియొనూసియు, దమరి అను ఒక స్త్రీయు వీరితో కూడ మరికొందరునుండిరి. |
| కొరింథు పట్టణములో యూదుల సమాజమందిరములలో తర్కించుట, ఒప్పించుట, ఎదురాడి దూషించిన యూదులున్నారు. (అ.కార్య. 18:6) | అనేకులు కొందరు, నమ్మి విశ్వసించారు. (అ.కార్య. 18:8)<br>బహు జనసమూహం అక్కడ ఉన్నారు. (అ.కార్య. 18:10) |

| | |
|---|---|
| ఫెలిక్సు మెస్సీయను గూర్చి విన్నాడు. భయపడ్డాడు. ద్రవ్యమేమైనా దొరుకుతుందేమోనని సౌలును పిలుస్తూ ఉండేవాడు కాని యూదులచేత మంచివాడనిపించుకోవాలని సౌలును బంధకాల్లోనే ఉంచిపోయాడు. (అ.కార్య. 24:24-27) | అందుకు సౌలు - నేను కిలికియలోని తార్సువాడైన యూదుడను; ఆ గొప్పపట్టణపు పౌరుడను. (అ.కార్య. 21:39) నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను. (అ.కార్య. 22:3) |
| ఆసియ నుండి వచ్చిన దుష్టులైన యూదులు (అ.కార్య. 21:27,28,30) | ఈ మనుష్యులు (సౌలు-సీల) యూదులైయుండి. (అ.కార్య. 16:20) |
| సౌలును బ్రతకనివ్వవద్దని, చంపివేయ్యమని కేకలు వేస్తూ తమపై బట్టలు విదుల్చుకొని, ఆకాశముతట్టు దుమ్మెత్తి పోసిన యూదులు. (అ.కార్య. 22:22) | అలెక్సంద్రియవాడైన అపొల్లో అను ఒక యూదుడు ఎఫెసునకు వచ్చెను. (అ.కార్య. 18:24) ఏమిటి ఇతని బోధ? ఎవరు ఇతను? అని పరిశీలిస్తే యషువయే మెస్సీయ అని లేఖనముల ద్వారా అతడు దృష్టాంతరపరచి, యూదులవాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించుచువచ్చెను. (అ.కార్య. 18:28) అంటే ఈయన మెస్సీయను నమ్మిన యూదుడు. |
| ప్లీడర్ ద్వారా నేరములు మోపిన యూదులు (అ.కార్య. 22:30, 24:1,2) | |
| సౌలును చీల్చివేయాలనెడి మనస్సు కలిగిన యూదులు. (అ.కార్య. 23:10) | ఇతనివలె మెస్సీయను నమ్మిన యూదులు బహుజన సమూహముగా కొరింధు పట్టణములో ఉన్నారు. (అ.కార్య. 18:10) యెరూషలేములో మెస్సీయను నమ్మిన యూదులు కొన్నివేల మందిఉన్నారు. (అ.కార్య. 21:20) |
| సౌలును చంపువరకు అన్నపానములు పుచ్చుకొనమని ఒట్టుపెట్టుకొనిన 40 మంది యూదులు. (అ.కార్య. 23:12-15,20,21) | |
| ప్రధాన యాజకుడైన అననీయ సౌలును నోటి మీద కొట్టమనుట (అ.కార్య. 23:2) | మెస్సీయ ఏర్పరచుకొనిన 12 మంది శిష్యులు మెస్సీయను నమ్మిన యూదులు. సౌలు మెస్సీయను నమ్మిన యూదుడు |

ప్రతీ సమాజమందిరములోను ఆయనను విశ్వసించిన యూదులు ఉన్నారు. (అ.కార్య. 22:19, 26:11) స్తెఫను కూడా మెస్సీయను నమ్మిన యూదుడు (అ.కార్య. 22:20) సౌలుకు బాప్తిస్మమిచ్చిన అననీయ మెస్సీయను నమ్మిన యూదుడు. (అ.కార్య. 22:12) వీళ్ళందరూ మెస్సీయానిక్స్ లేక నజరేన్స్ అని పిలవబడ్డారే గాని క్రైస్తవులు అనికాదు. గనుక క్రైస్తవులు అని పిలవబడే మీకు ఆ పేరు ఎలా వచ్చిందో ముందు తెల్సుకోండి. బైబిల్లో క్రైస్తవులు ఎవరూ లేరు. అందరూ మెస్సీయను నమ్మిన యూదులే ఉన్నారు.

## ప్రశ్నలు - జవాబులు

**మీ పత్రిక మాకు వద్దు. మేము చదవము. మీ పత్రిక చదవడం వలన మేము బలహీనపడిపోతున్నాం. వద్దు అంటే మాకు పంపిస్తారెందుకు?**

**జవాబు :** చూడు యేసునామ సోదరుడా! నీ మాటలను బట్టి నీకు బైబిలు జ్ఞానం ఎంత ఉందో అర్ధమవుతుంది. బైబిల్లో చాలా మంది చేత పరమతండ్రి వారికి యిష్టం కాని పనులు చెయ్యించాడు.

ఉదా:

1. పేతురుకి చతుష్పాద జంతువులను తినడం ఇష్టం లేదు. కాని అది ఆయన చిత్తం గనుక తప్పలేదు. (అ.కార్య. 10:10-15)
2. అపోస్తలుడైన సౌలుకి ముల్లు ఉంచుకోవడం యిష్టంలేదు. కాని దానిని కావాలని అలాగే ఉంచాడు. (2కొరింథి 12:7)
3. యోబుకి ముట్టనొల్లని వస్తువులు, హేయములైన వస్తువులే భోజన పదార్ధములాయెనట. (యోబు 6:7)
4. పరమతండ్రి మాటలను ఒకడు కాల్చివేస్తుంటే, అవేమాటలను తిరిగి వ్రాయిస్తున్నాడు. యిర్మీయా (36:15-28)
5. యిర్మీయాకి వాక్యం చెప్పడం యిష్టంలేదు. కాని బలవంతం చేసి పరమతండ్రి యిర్మీయాను అవమానమునకును, అపహాస్యమునకు హేతువు చేస్తున్నాడు. (యిర్మీయా 20:7-11)
6. బిలాము గాడిదకు బిలాము నెదిరించుట యిష్టంలేదు, కాని తప్పడంలేదు. (సంఖ్యా 22:30)
7. అన్నెందుకు మెస్సీయ "ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము" అని ప్రార్ధన చేసాడు. తొలగిపోయిందా? అప్పుడాయన ఏమిచేసాడో (మత్తయి. 26:42) చదివి, ఆయన వలె విధేయత చూపించి ఆయన చిత్తాన్ని తెల్సుకో. అంతేగాని ఆయన మీద, ఆయన మాట మీద లేక ఆయన బోధ మీద తిరుగుబాటు చేయ్యకు. నీవు ఎవరివో? ఏ రకం విశ్వాసివో? నీ బోధకుడెవడో? వాడిలో ఏ ఆత్మ ఉందో? వాడిని నడిపించేవాడెవడో? వాడిలో ఏ ఆత్మ ఉందో మాకు బాగా తెలుసు.

చూడు నీకు పత్రిక పంపించడం మాకూ ఇష్టంలేదు. కాని చెప్పానుగా 7 ఉదాహరణలు. ఇది ఆయన చెప్తుంటే మేము చేస్తున్నాం. బలము పరమతండ్రిది (కీర్తనలు 62:11), బలహీనత దయ్యానిది (లూకా 13:11) నీవు దయ్యపు సమాజంతో సహవాసం చేస్తుంటే బలహీనత కాక బలమెలా వస్తుంది? నిజంగా నీలో ఆయనే ఉంటే (1యోహాను 4:4) బలహీనత ఎందుకు వస్తుంది? అర్ధమయ్యిందా నీ ఆత్మీయ బ్రతుకు?

**ఇప్పుడైన మంచి బుద్ధి తెచ్చుకొని పత్రిక చదవడం నేర్చుకో.**

**పత్రిక ఉచితం కాదు సంవత్సర చందా రూ. 50/- మాత్రమే మీరు చందా చెల్లించి పత్రికను పొందవలసినదిగా కోరుచున్నాము.**

**-ఎడిటర్ & పబ్లిషర్**

## సత్యమునకై పోరాటం అను ఈ పత్రిక కేవలం గొఱ్ఱెల కొరకే



**కుక్కలు** **పందులు** **గొఱ్ఱెలు**

పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి. మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి. (మత్తయి 7:6) గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 10:10)

**పాట - 1**

ప. నీ ముఖదర్శనం నాకెంతో ఆనందం
అది నాజీవితానికి వెలుగిచ్చే తైలం
నా మనస్సునకు ఉల్లాసవస్త్రం
నా హృదయమునకు ఆనందతైలం ॥నీముఖ॥

1. అందరినీ నీకై వదులుకున్నాను
నిన్నే గురిగా చేసుకున్నాను
రాత్రియు పగలు నీ ఆలోచనతో
నా జీవితమును గడుపుతున్నాను ॥నీముఖ॥

2. నీ ప్రేమను నేకోరుకున్నాను
నీ సహవాసమునే కలిగిఉన్నాను
నీ మార్గమునే ఎంచుకున్నాను
నీ మాటలనే తలపోయుచున్నాను ॥నీముఖ॥

**పాట - 2**

ప. ఒక్కచూపుతో నన్ను ఆకర్షించినావు
ఒక్కమాటతో నన్ను ఆకట్టుకున్నావు
అ.ప. బలవంతమేమిలేదు నీసేవ చేయుటకు
బాధ్యతే నాకిచ్చావు నిన్ను భరియించుటకు

1. ప్రేమతోనే నన్ను జయించావు నీవు
ప్రేమలోనే నన్ను నడిపించుచున్నావు ॥అ.ప.॥

2. నీ కాడి ఎంతో సుళువుగా ఉంది
నీ భారమెంతో తేలికగానున్నది ॥అ.ప.॥

3. నీ ఆజ్ఞలేమీ భారమైనవికావు
నీ ధర్మశాస్త్రం నాకెంతో ప్రియము ॥అ.ప.॥

రచన, స్వరకల్పన : బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ